పరిగిలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, ఫిబ్రవరి 27: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చేవెళ్లలో జరిగిన రూ.500 వంటగ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకాల ప్రారంభోత్సవానికి పరిగి నుంచి ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి తరలివెళ్లారు. ఈ సందర్భంగా పరిగిలో ఆయన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చుతుందన్నారు. పరిగి నియోజకవర్గంలో నేవీ రాడార్ కేంద్రం ఏర్పాటు, వికారాబాద్-కృష్ణా రైల్వేలైన్ నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకొని సుగమం చేశారన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో రూ. నాలుగు వేల కోట్లతో త్వరలోనే మెడికల్ కళాశాల ఏర్పాటు అవుతుందన్నారు. త్వరలోనే రూ.2లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బ్లాక్ వన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పార్థసారథి, కులకచర్ల ఎంపీపీ సత్యమ్మ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు కృష్ణ, శ్రీనివాస్, హన్మంతు, అశ్రఫ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతకు ప్రత్యేక చర్యలు

తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో చెత్తను తొలగింపజేస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి

కులకచర్ల, ఫిబ్రవరి 27 : పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కులకచర్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కులకచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని చెత్తాచెదారాన్ని గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డులో పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు మురుగునీటి కాల్వలను శుభ్రం చేస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కేవైసీ గడువును పెంచాలి

దోమ, ఫిబ్రవరి 27 : రేషన్ షాపుల్లో కేవైసీ చేసుకునే గడువు ఈ నెల 29తో ముగియనుందని, గడువును పెంచాలని బొంపల్లి ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ టి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ షాపుల్లో సరుకులు తీసుకోవాలంటే కేవైసీ చేయించుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో గ్రామాల్లో ప్రజలు, విద్యార్థులు తప్పనిసరి పరిస్థితుల్లో రేషన్ షాపుల్లో కేవైసీ చేయించుకుంటున్నారు. కేవైసీ చేసుకునే క్రమంలో ఆధార్ కార్డుల్లో సక్రమంగా చిరునామాలు నమోదు కాక విద్యార్థుల వేలి ముద్రలు రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని తెలిపారు. విద్యార్థులను గురుకులాలు, హాస్టళ్ల నుంచి ఇంటికి పంపేందుకు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డెన్లు నిరాకరిస్తున్నారు. విద్యార్థులకు పరీక్షల సమయం దగ్గర పడుతున్న సందర్భంగా ప్రభుత్వం వెంటనే స్పందించి కేవైసీ నమోదుకు గడువును పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మౌలిక వసతుల కల్పించాలి

తాండూరు రూరల్, ఫిబ్రవరి 27: ఎస్సీ బాలుర వసతి గృహంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు కరణ్‌కోట ఎస్సీ బాలుర వసతి గృహం ఇన్‌చార్జి వార్డెన్ రాజేశ్వర్ తెలిపారు. విద్యుర్థుల మల,మూత్రాల కోసం వసతి గృహం బయటికివెళ్లాల్సి వస్తున్నదన్నారు.

నిమిషం ఆలస్యమైతే.. అనుమతికి నిరాకరణ

- 8 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్
- తాండూరులోని 8 కేంద్రాల్లో ఫస్టియర్ 2300, సెకండీయర్ 2400 మంది విద్యార్థులు
- తాండూరు కస్టోడియన్ మల్లినాథప్ప, కృష్ణయ్య

తాండూరు: పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, సీఐ సంతోష్ కుమార్

తాండూరు, ఫిబ్రవరి 27 : ఇంటర్మీడియట్ 2023-24 విద్యా సంవత్సర వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తాండూరులో జరుగనున్న 8 పరీక్షా కేంద్రాల్లో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇంటర్మీడియట్ పరీక్షల తాండూరు కస్టోడియన్ బి.మల్లినాథప్ప, కృష్ణయ్య మంగళవారం మీడియాతో పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2 సెంటర్లు (ఏ అండ్ బీ), చైతన్య జూనియర్, సిద్ధార్థ జూనియర్, సింధూ బాలికల జూనియర్, అంబేద్కర్ పారామెడిల్ జూనియర్ కళాశాలతో పాటు హైదరాబాద్ రోడ్డు మార్గంలోని టీఎస్‌డబ్ల్యూఆర్, టీఎంఆర్‌జేసీల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో మొదటి సంవత్సరం 2300 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో జనరల్ 1650, ఒకేషనల్ 650 మంది, ద్వితీయ సంవత్సరం 2400 మంది పరీక్షలు రాయనున్నారు. ఇందులో జనరల్ 1700, ఒకేషనల్ 700 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు పోలీసు, రెవెన్యూ ఇతర అధికారులు పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టిస్‌కు పాల్పడితే క్రిమినల్ కేసులతో పాటు విద్యార్థులను డిబార్ చేస్తామన్నారు. పరీక్షా కేంద్రానికి 200 మీటర్ల దూరంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. సమస్యాత్మక పరీక్షా కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. స్పెషల్‌స్క్వాడ్ బృందాలు, ఇంటర్ బోర్డు స్క్వాడ్, కలెక్టర్, ఆర్జేడీల ఆధ్వర్యంలోని హైపర్ కమిటీ తనిఖీలు నిర్వహిస్తుందన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి అధికారులు, సిబ్బంది, విద్యార్థులకు సెల్‌ఫోన్లు అనుమతి లేదని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 144 సెక్షన్ విధిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్లోబల్ ఫాజీషన్ సిస్టమ్ (జీపీఎస్)లను కూడా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి సెంటర్ దగ్గర ప్రత్యేక అధికారిని నియమించినట్లు పేర్కొన్నారు.

పరిగిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నంబర్లు వేస్తున్న సిబ్బంది

ఉదయం 9 గంటల నుంచే..

ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పరీక్షలకు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసే విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తాండూరు కస్టోడియన్ బి.మల్లినాథప్ప, కృష్ణయ్య సూచించారు. విద్యార్థులను ఉదయం 8.30 గంటలకే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. 8.45 గంటల తరువాత కేంద్రంలోకి వస్తే అందుకు సంబంధించిన ఆధారాలు, కారణాలు తెలిపిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ అనుమతి తీసుకొని కేంద్రంలోకి వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. 9 గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా సెంటర్‌లోకి అనుమతించేది లేదని పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పరీక్షా కేంద్రాలను పోలీస్ అధికారులతో పాటు ప్రత్యేక అధికారులు పరిశీలించారు. విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలన్నీ ఏర్పాటు చేయించారు.

పరిగిలో అయిదు పరీక్షా కేంద్రాలు

పరిగి : ఇంటర్మీడియట్ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి పరిగిలో ఏర్పాటు చేసిన అయిదు పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టారు. పరిగిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 298 మంది విద్యార్థులు, జాఫర్‌పల్లి మాడల్ జూనియర్ కళాశాలలో 358, విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో 235, పల్లవి జూనియర్ కళాశాలలో 240, గ్లోబల్ జూనియర్ కళాశాలలో 241, మొత్తం 1372 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్ష ప్రారంభ సమయం 9 గంటలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరని అధికారులు తెలిపారు. అలాగే విధులు నిర్వర్తించే వారు సెల్‌ఫోన్‌ను ఉపయోగించరాదు.

ఇంటర్ కళాశాలను సందర్శించిన తహసీల్దార్

మర్పల్లి : పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని తహసీల్దార్ గణేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి పరీక్షల ఏర్పాటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో తాగేందుకు మంచినీరు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఆయన వెంట కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నిబంధనలు తప్పనిసరి పాటించాలి

పరిగిటౌన్ : ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల దగ్గర 144 సెక్షన్ విధించామని, నిబంధనలు తప్పనిసరి పాటించాలని ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను పరీక్షల సమయం అయిన తర్వాత తెరుచు

మర్పల్లి కళాశాలలో అధ్యాపకులతో మాట్లాడుతున్న తహసీల్దార్ గణేశ్

కోవచ్చని సూచించారు.

ఏర్పాట్లు పూర్తి

కొడంగల్ : ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల సూపరింటెండెంట్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మొదటి సంవత్సరంలో 638మంది, ద్వితీయ సంవత్సరంలో 506 మంది, ప్రైవేటుగా 59మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

పెద్దేముల్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాటు చేసినట్లు పరీక్షల నిర్వహణాధికారి రమేశ్ తెలిపారు. మండలంలో మొదటి ఏడాదిలో 1377 మంది, రెండో ఏడాదిలో 1314 మంది మొత్తం 2,691 మంది హాజరుకానున్నారని, అదేవిధంగా ఓకేషనల్‌లో ఫస్టియర్‌లో 33 మంది, సెకండియర్‌లో 26 మంది పరీక్షలు రాయనున్నారన్నారు. కాగా పరీక్షా పరీక్షా కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ కిషన్, ఎంపీడీవో జర్పప్ప క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ వెంకన్న, కళాశాల సిబ్బంది అనిల్‌కుమార్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

కులకచర్ల : మండల కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రా ల్లో ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కులకచర్ల తహసీల్దార్ మురళీధర్, ఎంపీడీవో రమేశ్‌నాయక్ తెలిపారు. మంగళవారం వారు శ్రీరామలింగేశ్వర కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ప్రిన్సిపాల్ కామేశ్వరితో కలిసి పరిశీలించారు. మండలంలోని శ్రీరామలింగేశ్వర, వివేకానంద జూనియర్ కళాశాలల్లో అన్ని పూర్తైనట్లు వారు చెప్పారు.

వైభవంగా ధీర ఆంజనేయస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠాపన

కొడంగల్, ఫిబ్రవరి 27: పట్టణంలోని కార్గిల్ కాలనీలోని ధీర ఆంజనేయస్వామికి భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు కిట్టుస్వామి బృందం ద్వారా విగ్రహ పునఃప్రతిష్ఠాపన ఉత్సవాన్ని ప్రారంభించారు. బుధవారం ఆహ్వాన దేవత, శోడశోపాచార పూజ, గణపతి, వాస్తు, నవగ్రహ, గరుడ, మన్యుసుక్ర హోమం తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 29న ఆంజనేయస్వామి, గరుడ స్తంభ మంగళస్నానం, అభిషేకం, హోమం, మంగళ హారతి, ఆశీర్వచనం వంటి విశేష పూజా కార్యక్రమాలు కొనసాగనున్నట్లు తెలిపారు. భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలతో పాటు అన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

హోమం నిర్వహిస్తున్న అర్చకులు

ఉత్సవాల్లో పాల్గొన్న తండా వాసులు

ఘనంగా సేవాలాల్ ఉత్సవాలు

బషీరాబాద్, ఫిబ్రవరి 27 : మండలంలోని వాల్యానాయక్‌తండాలో సేవాలాల్, మరియమ్మ ఉత్సవాలను గిరిజనులు మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయాలను పూలతో అందంగా అలంకరించారు. అనంతరం తండా ప్రజలు వివిధ రకాల వంటకాలు తయారు చేసి సేవాలాల్, మరియమ్మలకు నైవేద్యంగా సమర్పించి పశువులు బాగుండాలని.. పంటలు బాగా పండాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివనాయక్, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ రామూనాయక్ పాల్గొన్నారు.

భూతగాదాల్లో పోలీసులు తలదూర్చరు

పరిగి టౌన్, ఫిబ్రవరి 27 : పోలీసులు భూ తగాదాల్లో తలదూర్చరని పరిగి డివిజన్ డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయ న కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డారు. పోలీసులు భూతగాదాల్లో తలదూర్చుతున్నారని తనపై కొందరు చేస్తున్న ప్రచారం అవాస్తవమని తెలిపారు.

భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్న

వారిపై చర్యలు తీసుకోవాలి

దోమ, ఫిబ్రవరి 27 : తన భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని చీమే రాములమ్మ మం గళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సుదర్శన్‌కు వినతి పత్రం అందజేసింది. రాములమ్మకు తిమ్మాయిపల్లి గ్రామంలో సర్వే నంబర్ 50లో 1.9 గుంటలు, 43లో 1.20 గుంటల భూమి ఉన్నది. కాగా ఆమె సర్వేనంబర్ 50లోని భూమిని అయూబ్ అనే రియల్టర్‌కు 2018లో విక్రయించింది. అయితే ఆయన ఇటీవల కాస్తుకు వచ్చి సర్వేనంబర్-43లో ఉన్న 1.20 గుంటల భూమిని ఇతరులకు విక్ర యించానంటూ కబ్జాకు యత్నిస్తున్నాడని ఆమె పేర్కొంది. తాను విక్ర యించింది ఓ సర్వేనంబర్‌లోని భూమి అయితే మరోసర్వే నం బర్‌లోని భూమిలోకి అయ్యూబ్ చొరబడేందుకు యత్నిస్తున్నాడని.. పూర్తి స్థాయిలో సర్వే చేసి న్యాయం చేయాలని ఆర్ఐని కోరింది. ఆర్ఐని కలిసిన వారిలో బాధితురాలు రాములమ్మ, గ్రామస్తులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 27 : మండలంలోని బురాన్‌పూర్ గ్రామంలో సోమవారం విద్యుదాఘాతంతో మృతిచెందిన బోయిని లక్ష్మణ్, లక్ష్మి దంపతుల కొడుకు సిద్ధార్థకు లక్ష్మణ్ ఎస్సెస్సీ బ్యాచ్ స్నేహితులు రూ.55వేల నగదు ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం గ్రామంలోని మృతుడి ఇంటికి చేరుకున్న స్నేహితులు విద్యుత్ షాక్‌తో దంపతులు మృతిచెందడం పట్ల విచారం వ్యక్తం చేశారు. వారి వెంట కాశప్ప, నాగభూషణం, అంజిలయ్యగౌడ్, రత్నం, చంద్రమోహన్, సత్యయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి మల్లికార్జున స్వామి

ఆలయ ఉత్సవాలు

పరిగి, ఫిబ్రవరి 27 : పరిగి పట్టణంలో కొలువైన భ్రమరాంబ సహిత మల్లికార్జునస్వామి ఆలయ త్రయోదశ వార్షికోత్సవాలు నేటి నుంచి వచ్చే నెల ఒకటో తేదీ వరకు జరుగుతాయని ఆలయ కమిటీ నిర్వాహ కులు తెలిపారు. 28వ తేదీ బుధవారం ఉదయం 6.05 గంటలకు అఖండ దీపారాధన, ధ్వజారోహణం, రుద్రాభిషేకం, 29వ తేదీ గురువారం ఉదయం 6.05 గంటలకు మహాన్యాసక రుద్రాభిషేకం, గణపతి హోమం, రుద్రాభిషేకం, మార్చి1 శుక్ర వారం ఉదయం 4.30 గంటలకు అగ్ని గుండం, స్వామి వార్ల ఊరేగింపు, ఉదయం 10.54 గంటలకు స్వాతి నక్షత్రయుక్త అభిజిత్ లగ్నమున స్వామి వారి కల్యాణం ఉంటుందన్నారు.

పరిగిలో మహారుద్రాభిషేకం

పరిగి, ఫిబ్రవరి 27 : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మార్చి 8 శుక్ర వారం సాయంత్రం పరిగి పట్టణంలోని మార్కెట్‌యార్డులో మహారుద్రాభిషేకం, శివ రాత్రి జాగరణ, మహాకాల హారతి కార్యక్రమాలు జరుగుతాయని పూడూరు జడ్పీటీసీ మేఘమాలాప్రభాకర్‌గుప్తా దంపతులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తి గీతాలాపన రాంప్రసాద్‌శర్మ చేత ఉంటుందన్నారు. యోగా గురూజీ శివానంద ఆచార్య ఆధ్వర్యంలో సాయంత్రం 6 నుంచి రాత్రి 12 గంటల వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయని.. భక్తులు అధికసంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

మాతా,శిశు ఆరోగ్య కిట్ అందజేత

కులకచర్ల, ఫిబ్రవరి 27 : ఆస్పత్రిలో డెలివరీ అయిన మహిళలకు మాతాశిశు ఆరోగ్య కిట్‌ను అందజేస్తున్నట్లు కులకచర్ల సీహెచ్‌వో చంద్రప్రకాశ్ తెలిపారు. మంగళవారం కులకచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవమైన మందిపల్ గ్రామానికి చెందిన శిరీషకు మాతా శిశుఆరోగ్య కిట్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో డెలివరీ అయిన ప్రతి మహిళకూ ఈ కిట్‌ను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్‌నర్స్ మౌనిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాతా శిశు ఆరోగ్య కిట్‌ను మహిళకు అందజేస్తున్న సీహెచ్‌వో చంద్రప్రకాశ్

బాధిత కుటుంబానికి బీమా చెక్ అందజేత

నవాబుపేట, ఫిబ్రవరి 27 : బాధిత కుటుంబానికి బీమా చెక్కును అందజేసినట్లు పులుమామిడి కెనరా బ్యాంక్ మేనేజర్ మహేందర్ తెలిపారు. మండల పరిధిలోని చించల్‌పేట గ్రామానికి చెందిన తల్లారి కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, అతడికి పులుమామిడి కెనరా బ్యాంక్‌లో పీఎంజీజీ పథకం కింద రెండు లక్షలు మంజూరు అయ్యాయని, వాటిని మృతుడి భార్య యాదమ్మకు అందజేసినట్లు బ్రాంచ్ మేనేజర్ మహేందర్ పేర్కొన్నారు. అనంతరం మేనేజర్ మహేందర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సామాన్య కుటుంబాలు, మధ్య తరగతి కుటుంబాలు బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గుర్తుజేశారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న మేనేజర్ మహేందర్

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

కొడంగల్, ఫిబ్రవరి 27: విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించి ఉపాధ్యాయుల ప్రశంసలను అందుకున్నారు. మంగళవారం మండలంలోని రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో 6,7 తరగతులకు ఉత్తమ బోధన చేపట్టిన అరవిందకు మొదటి బహుమతి, మౌనికకు ద్వితీయ, రాజ్యలక్ష్మి తృతీయ బహుమతులను అందుకున్నారు. 8,9వ తరగతులకు బోధించిన సౌజన్యకు మొదటి, శ్రీకాంత్‌రెడ్డికి ద్వితీయ, నందినికి తృతీయ బహుమతులు అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామలమ్మ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంత లక్ష్మి, ముత్యప్ప, అశోకుమార్, నరేందర్, శ్రీవాణి, శ్రీనివాస్, భ్రమరాంబ, శంకర్‌రావు పాల్గొన్నారు.

శ్రీరామలింగేశ్వర కళాశాల ప్రిన్సిపాల్‌కు

విశ్వనాథ్ స్వర్ణ నంది పురస్కారం

హైకోర్టు జడ్జి నుంచి అవార్డును అందుకుంటున్న శ్రీరామలింగేశ్వర కళాశాల ప్రిన్సిపాల్ కామేశ్వరి

కులకచర్ల, ఫిబ్రవరి 27 : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర జూ నియర్ కళాశాల ప్రిన్సిపాల్ కామేశ్వరికి స్వర్ణనంది పురస్కారం వరిం చింది. సాహిత్య రంగంలో విశేషంగా చేస్తున్న కృషిని గుర్తించిన శ్రీ త్యాగరాయగాన సభ చిక్కడపల్లి, హైదరాబాద్ వారు పద్మశ్రీ డాక్టర్ కే విశ్వనాథ్ 94 జయంతి సందర్భంగా ఆమెకు స్వర్ణనంది అవార్డును అందజేశారు. తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ రాధారాణి, ప్రముఖ ఒడిస్సీ నృత్యకళాకారిణి, ఇండియన్ క్లాసికల్ డ్యాన్సర్ షారోన్‌లోవెన్ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Balanagar గ్రామానికి చెందిన Polemoni Vinod Kumar S/o Polemoni Chandraiah, aged 29 years, Occ: Business, R/o H.No. 9-96, Balanagar Village & Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటీ హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటీ అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు పెద్దముల్లో ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential house plot No.86A extent 101.52 Sq.yards, in Sy.No.18/E, 18/Voo, situated within the limits of Gundlakunta Village, Hajipally Gram Panchayath, Farooqnagar Mandal, R.R. Dist., **Bounded by: East:** Plot No.85b, **West:** Plot No.86B, **North:** Plot No.82B, **South:** 20 ft. Road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను Kethavath Rajender S/o K. Hathiram aged: 33 years, Occ: Business, R/o H.No.3-8, Devunibanda Tanda, Gantalavelly Village, Farooqnagar Mandal, Ranga Reddy District, T.S., వాస్తవ్యులు స్థానికం కింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఎవరికైన ఆక్షేపణలు గాని ఆరోపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోపు సంప్రదించగలరు, లేనిచో ఈ ఆస్తి ఎటువంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు సాగుతారు.

Schedule of the property:
All that the open plot in Sy.No. 163/UU/1/2, admeasuring 242 Sq. Yds., situated at Gantlavelli Village, Farooqnagar Mandal, Ranga Reddy District. **Boundaries: East:** Road, **West:** Plot of M. Manohar & Others, **North:** Land of Roopla, **South:** 33 Fts Road

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట